క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విరుపాక్షమ్మ గంగ జాతర



విరుపాక్షమ్మకు హారతులిస్తున్న భక్తులు

తవణంపల్లె: మండలంలోని తొడతరలో మంగళ వారం రాత్రి విరుపాక్షమ్మ గంగజాతరను భక్తిశ్ర ద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని సుగంధ పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. అనంతరం అమ్మవారికి అంబళ్లు పోసి, పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించి మమ్ములను కాపాడు తల్లీ అంటూ మొక్కులు తీర్చుకొన్నారు. తర్వాత అమ్మ వారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మ వారిని బుధవారం ఊరేగింపుగా తీసుకొచ్చి నిమజ్జనం చేశారు.

తవణంపల్లె హైస్కూల్‌కు ఇక మహర్దశ



తవణంపల్లె: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ వచ్చింది. విద్యార్థు లకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించి అభివృద్ధి చేయడానికి ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకానికి తవణంపల్లె హైస్కూల్ ఎం పికైంది. దీంతో ఇక్కడ ల్యాబ్‌లు, పరికరాలు, స్మార్ట్ తరగతి గదులు, లైబ్రరీ, గ్రీన్ పాఠశాల, క్రీడా సదుపాయాలు, ఆర్ట్ రూములతో పలు సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ మేరకు హెచ్ఎం శ్రీదేవి అన్ని వివరాలతో అప్‌లోడ్ చేయించారు. దీంతో హైస్కూల్ రూపురేఖలు మారనున్నాయి.

బంగారుపాళెంలో భారీ వర్షం



బంగారుపాళెంలో కురుస్తున్న వర్షం

బంగారుపాళెం: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోతతో అల్లాడిన జనానికి వర్షంలో ఉపశమనం పొందారు. సాయంత్రం 4 గంట లకు ప్రారంభమైన వర్షం 5 గంటల వరకు గం టపాటు భారీగా కురిసింది. వర్షానికి మురుగు కాలువలు నిండి నీరు జాతీయ రహదారిపై ప్రవ హించడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

కాణిపాకంలోమోస్తరు వర్షం

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద బుధవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. ఎండ వేడిమికి ఉక్కపోతకు గురైన భక్తులు సాయం త్రం ఆకాశంలో మబ్బులు కమ్ముకొని, చల్లటి గాలి వీస్తూ వర్షం కురవడంతో భక్తులు ఆనందం తో స్వామివారిని దర్శించుకున్నారు.

జోడిచింతలలో తాగునీటి ఎద్దడి



యాదమరి: మండలంలోని జోడిచింతల గ్రా మంలో తాగునీటి సమస్య ఉందని వెంటనే పరి ష్కరించండి సారు అంటూ గ్రామస్తులు కోరుతు న్నారు. గ్రామానికి చెందిన తాగునీటి బోరు మర మ్మతులకు గురైందని గ్రామస్తులు చెప్పారు. దీం తో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. దీనిపై అధికారుల కు, ప్రజాప్రతి నిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఉన్నతాధికారులైనా స్పం దించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆస్పత్రికెళ్లి పింఛన్ అందజేత



సాలమ్మకు పింఛను అందజేస్తున్న వలంటీరు

పూతలపట్టు: వేనూతనపల్లి పంచాయతీ కూటం వారిపల్లెకి చెందిన అవులసాలమ్మ అనారోగ్యం తో తిరుపతిలోని ఆస్పత్రిలో చేరింది. ఈ విషయం తెలుసుకున్న వలంటీరు మాధవి బుధ వారం తిరుపతికెళ్లి పింఛను అందజేసింది.

ఫిజియోథెరపీతో ఫిట్

జిల్లా ఆస్పత్రిలో ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి వ్యాయామాల ద్వారా చికిత్స అందించడానికి అధికార యంత్రాం గం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగానికి కావాల్సిన అత్యాధునిక పరికరాలను ప్రభుత్వం అందిస్తోంది. పూర్తి స్థాయి సిబ్బందిని నియమించింది. మెరుగైన సేవలు అందిస్తుండడంతో రోగుల తాకిడి పెరుగుతోంది.



ఫిజియో థెరపీ చేస్తున్న వైద్యురాలు

- అందుబాటులోకి అధునాతన పరికరాలు
- ఆస్పత్రిలో ప్రత్యేక విభాగం
- విభాగానికి పెరుగుతున్న రోగుల తాకిడి

ఓపీ వివరాలు ఇలా

నెల	ఓపీ సంఖ్య
జనవరి	1345
ఫిబ్రవరి	1437
మార్చి	1501
ఏప్రిల్	1556

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఫిజియోథెరపీ విభాగం ఉంది. ఈ విభాగంలో ఇద్దరు డాక్టర్లు, పీజీ డాక్టర్లు నలుగురు, 8 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమ స్యలు వచ్చినా ప్రభుత్వ పరంగా పెద్ద ఆస్పత్రే పెద్ద దిక్కు. ఇక్కడ ఫిజియోథెరపీ విభాగం ఎప్పటి నుం చో పనిచేస్తోంది. కానీ ఈ విభాగానికి గతంలో పెద్దగా స్పందన ఉండేది కాదు. ఇప్పుడు ప్రభుత్వం అన్ని రకాల పరికరాలను సమకూర్చడం , మెరుగైన చికిత్స అందించడంతో రోజు వారీ ఓపీ సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. నగర వాసులే కాకుండా పలు మండలాలను నుంచి కూడా ఈ విభాగాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈక్రమం లో ఓపీ సంఖ్య 60 దాటుతోందని వైద్యులు చెబు తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గం టల వరకు ఈ విభాగం పనిచేస్తోంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపీ సేవలు చూడగా, మధ్యాహ్నంపైగా అడ్మిట్‌లో ఉన్న ఆర్థో కేసులను చూస్తున్నారు.

పరికరాలు ఇలా..

షార్ట్‌వేర్ డయాథెరపీ, సర్వైకల్ ట్రాక్షన్, షోల్డర్, షోల్డర్ పుల్లీ, ఎలక్ట్రో థెరపీ, ఇంటర్ ఫెరన్సియల్ థెరపీ, వ్యాక్స్ థెరపీ, ఎలక్ట్రికల్ టిములేషన్, అల్ట్రా సౌండ్ థెరపీ వంటి పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిద్వారా శారీరక, కీళ్ల నొప్పులతో బాధపడు తున్న వారికి ఉచితంగా చికిత్స అందించి ఉప శమనం కలిగిస్తున్నారు. విద్యుత్ యంత్రాలు, పరిక రాలు ఉపయోగించి కండరాలు, కీళ్లు, నరాల సామ ర్థ్యాన్ని పెంచడానికి వ్యాయామాల ద్వారా చికిత్స చేస్తున్నారు.

ఎవరెవరికి ఈ ఫిజియోథెరపీ

- శరీరంలో ఏదైనా ఎముక విరిగినా, కండరం నొప్పి పట్టినా..వాటిని సాధారణ స్థితికి తీసు కురావడానికి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.
- పక్షవాతం, మెడ, నడుం, భుజం, వెన్ను నొప్పుల నుంచి ఉపశమనం కల్పించడానికి అవసరమైన అన్ని రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నారు.
- నరాల బలహీనతలు, ఒకే చోట కూర్చుని పని చేయడం వల్ల వచ్చే సమస్యలకు ఉపశమనం కల్పించే వ్యాయామాలు, థెరపీలు ఇక్కడ అం దుబాటులో ఉన్నాయి.
- దివ్యాంగులు, మానసిక ఒత్తిడితో సతమ తమయ్యే వారికి ఈ చికిత్స బాగా పనిచేస్తుంది.



మెరుగైన చికిత్స



వివిధ శారీరక సమస్య లతో ఫిజియోథెరపీ కోసం ఆస్పత్రికి వస్తున్న రోగుల సం ఖ్య పెరుగుతోంది. గతంలో రోజుకు 10 నుంచి 20 మంది మాత్రమే వచ్చేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య 60 దాటింది. ప్రభుత్వం పరికరాలు సమకూర్చడం , సిబ్బందిని నియమిచండంతో ఫిజియో సేవలు సకాలంలో అందుతున్నాయి. ఈ ఫలితంగా రోగుల సంఖ్య మరింత పెరగవచ్చు. ప్రభుత్వ ఆశయం మేరకే తాము పనిచేస్తున్నాం. రోగులకు మంచి సేవలు అందించాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నాం.

-లావణ్య, ఫిజియోథెరపిస్ట్

ఆ ఇద్దరి సమస్య పరిష్కారం

సాక్షి ఎఫెక్ట్..

గుడిపాల: మ్యుటేషన్ దందాపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. ఇద్దరు మహిళా రైతులను బుధవారం పిలిపించి ఆన్‌లైన్‌లో మ్యుటేషన్‌ను దరఖాస్తు చేయించారు. ఏప్రిల్ 29న బాధితులు జయమ్మ, అం డాలమ్మ వీఆర్‌ఓలు వేధిస్తున్నారని సాక్షిలో ప్రచురి తమైంది. సంబంధిత వీఆర్వోలు వారిద్దరినీ పిలి పించి మ్యుటేషన్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేపించారు. 14 రోజుల్లో మీకు 1బీ అం దుబాటులోకి వస్తుందని వారికి చెప్పారు. దీంతో వారు సాక్షికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు ద్విచక్ర వాహనాలు వేలం

గుడిపాల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఉదయం 8 ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. ఎక్సైజ్ కేసుల్లో గతంలో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు చెప్పారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు పోలీస్‌స్టేషన్‌కు రావా లన్నారు.

విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయొద్దు

చిత్తూరు కార్పొరేషన్: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయొద్దని వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎంతో మంది కార్మికుల త్యాగంతో విశాఖ ఉక్కును సాధించుకున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయ డమే పనిగా పెట్టుకున్నదన్నారు. విపక్షాలన్నీ కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్ర మంలో నాయకులు చైతన్య, నాగరాజన్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లేఔట్లలో విద్యుత్ కనెక్షన్లు



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : కుప్పం రెస్కో పరిధిలో ఉన్న జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఇల్లు పూర్తయిన వాటికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించారు. హౌసింగ్ శాఖ సమీక్షలో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన చోట్ల విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలన్నారు. రెస్కో ఎండీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రెస్కో పరిధిలో 85 జగ నన్న హౌసింగ్ లేఔట్‌లు ఉండగా, 26 లేఔట్లలో విద్యుత్ కనెక్షన్ అందించేందుకు అన్ని చర్యలు చేప డుతున్నామని వివరించారు.

వైద్యశాఖ సమీక్షలో..

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకుని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలని కలెక్టర్ అన్నారు. గర్భిణులు చిన్నపిల్లల విషయంలో అత్యంత జాగ్ర త్తగా వైద్యం అందించి, వారి ఆరోగ్యం పట్ల నిరం తరం నిఘా పెట్టాలన్నారు. డయాబెటిక్, ఇతర వ్యాధిగ్రస్తుల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉం డాలని చెప్పారు. అనీమియాతో బాధపడుతున్న పిల్లలు, గర్భిణులు, ఇతర చిన్న పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. నిరంతరం వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని ఆయన సూచించారు. 10 నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న వారి ఆరోగ్య పరి స్థితి మీద రోజువారి నివేదికలు ఇవ్వాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఏఎన్‌ఎంలు క్షేత్రస్థాయిలో నివేది కలు తయారు చేయాలని చెప్పారు. ఏఎన్‌ఎం డిశ్చార్జ్ ఫీడ్ బ్యాక్ రిపోర్టు అత్యంత జాగ్రత్తగా నిర్వ హించాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం క్షేత్రస్థాయిలో సక్రమంగా అందరికీ అందుబా టులోకి వచ్చేలా చూడాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 88 వేల మంది అవ్వాతాతలకు పరీ క్షలు నిర్వహించారని అందులో 36 వేల మందికి సం బంధించి కంటి అద్దాలు కావాలని గుర్తించినట్టు కలెక్టర్ తెలిపారు.

సీఎం కొత్తిండ్లుకు పరిష్కార ‘మార్గం’



దారి ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు

గుడిపాల: చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చొరవతో దారి సమస్యను పరిష్కరించారు. గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సీఎం కొత్తఇండ్లు గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు దారి సమస్యను తెలియజేశారు. కొంతదూరం పట్టాభూ మిలో వెళ్లాలని రైతు ఒప్పుకోవడం లేదని విన్నవిం చారు. దీంతో రైతుతో ఎమ్మెల్యే మాట్లాడి దారి సమ స్యను పరిష్కరించారు. దీంతో పాటు అ క్కడ కొంత వాగు ఉండడంతో పైపులు వేసుకొనేందుకు ఎమ్మెల్యే వారికి పైపులను అందించారు. గురువారం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జనార్దన్, యువత అధ్య క్షుడు శిలంబరసన్, వైఎస్సార్ సీపీ నాయకులు యుగంధర్, ప్రసాద్, సామ్‌వేల్ ఆధ్వర్యంలో జేసీబీతో దారిని ఏర్పాటుచేసుకున్నారు.

పింఛనుదారులు ఈకేవైసీ చేసుకోవాలి

బంగారుపాళెం: సబ్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ పింఛనుదారులు ఈ నెల 10వ తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఉప ఖజానాఅధికారి హరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంకా ఈకేవై సీ చేసుకోని పింఛనుదారులు తమ ఆధార్, మొబైల్ ఫోన్ తీసుకువచ్చి చేయించుకోవాలని సూచిం చారు. తమ సీఎఫ్‌ఎంఎస్ ఐడీలను ఆధార్‌తో లింక్ చేసుకుని, మొబైల్ నంబరుకు అనుసంధానం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగులు సీఎఫ్‌ఎంఎస్ హెర్ప్ పెరోల్ సేవలు పొందాలంటే ఈకేవైసీ అను సంధానం తప్పనిసరిగా చేసుకోవాలని ఆ ప్రకటన లో స్పష్టం చేశారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో అందరికీ వైద్యం



గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రశాంతి

ఐరాల: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలన్నదే ఫ్యామిలీ డాక్టర్ లక్ష్యమని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని గోవిందరెడ్డిపల్లెలో బుధవారం ఫ్యా మిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 90 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్ష లు నిర్వహించారు. మంచానికే పరిమితమైన రోగు ల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శంకరమ్మ, పీహెచ్‌ఎన్ జీవకళ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

197 రామాపురంలో..

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని 104 డాక్టర్ ప్రశాంతి. తెలిపారు. బుధవారం 197రామాపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలతోపాటు మంచం పట్టిన రోగులు, బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది దివ్య, సరస్వతి, శాంతకుమారి, అనురాధ, శశికళ పాల్గొన్నారు.

తాపాన్ని తగ్గించే తాటి ముంజెలు





గుడిపాల ఎంసీఆర్ క్రాస్ వద్ద, తవణంపల్లె మండలం టి.పుత్తూరులో తాటిముంజెల అమ్మకాలు

గుడిపాల: వేసవిలో విరివిగా లభించే తాటి ముంజె లకు భలే గిరాకీ వచ్చింది. ఇవి వేసవి తాపాన్ని తగ్గిం చడంతో పాటు పోషక విలువలు కూడా అంది స్తాయి. ఏప్రిల్‌లో ప్రారంభమైన ముంజెలు సీజన్ మే నెలాఖరు వరకు ఉంటుంది. సీజన్‌లో మాత్రమే దొరికేవి కావడంతో వీటికి మంచి డిమాండ్ ఉంది. ముంజెలో దాదాపు 87శాతం నీరే ఉండడంతో శరీ రంలో ఉష్ణోగ్రత తగ్గి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

పోషక విలువలు ఎక్కువే: వందగ్రాముల తాటిముం జెల్లో విటమిన్-ఎ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో పాటు థయామిన్, నియాసిస్ వంటి విటమిన్లు పుష్కలంగా దొరుకుతాయి. ఖనిజ లవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటర్ లక్షణాలు కలిగి వాపును తగ్గిస్తాయి. ఇవి తింటే ఆకలి పెరుగుతుంది. చిన్నా రులు, వృద్ధులకు, గుండెజబ్బులు, చక్కెర వ్యాధి గ్రస్తులకు ఎంతో మేలు చేస్తాయి. పీచు పదార్థం ఉం డడం వల్ల మల బద్ధకం నివారణకు తోడ్పడుతుంది.

డజను రూ.60

తవణంపల్లె: ప్రస్తుత సీజన్‌లో కొందరు వ్యాపారులు తాటి చెట్లను కొనుగోలు చేసి ముంజెలను తీసి విక్ర యిస్తున్నారు. ఒక్కొక్క చెట్టును రూ.150 నుంచి రూ.300 వరకు కొనుగోలు చేస్తారు. చెట్టు ఎక్కి కాయలు కోయడానికి రూ.50 చొప్పున ఇస్తున్నారు. ముంజెలు డజను రూ.60కు విక్రయిస్తున్నా రు. మం డలంలో వంద మందికిపైగా ముంజెల వ్యాపారాన్నే జీవనోపాధిగా చేసుకోవడం గమనార్హం.

తిరుపతికెళ్లి పింఛన్ పంపిణీ



యాదమరి: మండలంలోని 180 కొత్తపల్లె గ్రామా నికి చెందిన డయాలసిస్ రోగి గోవిందస్వామి తిరుపతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్లు దివ్య, సంధ్య బుధవారం ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



షమీంఅస్లాంను అభినందిస్తున్న నాయకులు

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచే ద్దామని ఏపీ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్, పూతల పట్టు నియోజకవర్గ పరిశీలకురాలు షమీంఅస్లాం అన్నారు. మండల కేంద్రానికి బుధవారం విచ్చేసిన ఆమెకు ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్ ఆధ్వర్యం లో నాయకులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఆమె మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గం లో నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలో నియోజకర్గంలోని అన్ని మండలాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనను కొనసాగించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంతోపాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు హేమచంద్ర, మొగి లయ్య, సర్పంచ్ శ్రీహరి, కిషోర్‌కుమార్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రఘుపతిరాజు, శేఖర్, మదన పల్లె ఎంపీపీ చంద్ర, కౌన్సిలర్లు రహంతుల్లా, వెంక ట్రామణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి పుష్ప పల్లకి

చిత్తూరు రూరల్: నగరంలోని దుర్గాంబ దేవ స్థానంలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు పుష్ప పల్లకి సేవను నిర్వహించనున్నట్లు ఈఓ మునిశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా పుష్పాలంకారం, భజంత్రీలు, పంబ వాయి ద్యం, కూతగాళ్లు, విద్యుత్ దీపాలంకరణ, చలువ పందిరి ఏర్పాటు చేసే వ్యక్తుల నుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 10వతేదీలోపు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా తిరుమంజనం



ఆలయాన్ని శుద్ధి చేస్తున్న అధికారులు, అర్చకులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం తిరుమంజన సేవను ఆలయ అధికారులు, అర్చక వేదపండితులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ప్రతి బుధవారం నిర్వహిం చే తిరుమంజనం సేవలో సాయంత్రం ఆల యంలో ఆలయ ప్రాకార మండపం, నవగ్రహ మండపం, గణపతి హోమం మండపం, షోడశ గణపతుల దగ్గర ఆలయాన్ని శాస్త్రోక్తం గా శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గంగమ్మ నిమజ్జనం



గంగమ్మ నిమజ్జనోత్సవంలో కొక్కేలకు వేలాడుతూ వెళుతున్న భక్తులు

యాదమరి: మూడు రోజులపాటు నిర్వహిస్తున్న గంగమ్మ జాతర బుధవారం సాయంత్రం అమ్మవారి నిమజ్జనంతో ముగిసింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలో వెలసిన ఓంశక్తి ఆలయంలో అమ్మవారి మాలాధా రణ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఓంశక్తి భక్తులు పలు విన్యాసాలతో వాహనాల్లో కొక్కేల సహాయంతో ఊరేగింపుగా వెళ్లి తిరుపతి గంగమ్మకు మాలలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణసంచా వేడుక లతో ఊరేగింపుగా తీసుకెళ్లి పెరుమాళ్లపల్లెలోని గం గమ్మ బావిలో నిమజ్జనం చేశారు.

చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి పోలీసు బందోబ స్తును పరిశీలించారు. ఎస్‌ఐ సుమన్ గట్టి బం దోబస్తు ఏర్పాటు చేశారు. గంగమ్మ జాతర నిమజ్జ నంలో అమ్మవారికి యూత్ సభ్యులు గజమాలలు జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి చేతుల మీదుగా సమర్పించారు.









నిమజ్జనంలో పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, నోటికి శూలాలు గుచ్చుకున్న భక్తులు, ఇనుప కొక్కేలకు వేలాడుతూ అమ్మవారికి పూలమాల సమర్పిస్తున్న భక్తుడు, ఊరేగుతున్న గంగమ్మ